PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 19-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 224 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



## గంజాయితో పట్టుబడ్డ ఎయిరిండియా కోపైలట్.. వెనక్కి పంపిన అమెరికా

ఎయిరిండియా కోపైలట్ ఒకరు శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో గంజాయితో పట్టుబడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం అతడు 'స్టాఫ్ ఆన్ డ్యూటీ' కింద ప్యాసింజర్ క్యాబిన్‌లో ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అతడు విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ క్రమంలో శానిఫ్రాన్సిస్కోలో అధికారులు చేసిన తనిఖీల్లో కోపైలట్ బ్యాగ్‌లో గంజాయి బయటపడింది. దీంతో వారు ఎయిరిండియాకు సమాచారం అందించారు. అనంతరం అమెరికా (ఖూ) అధికారులు కోపైలట్‌ను వేరే విమానంలో భారత్‌కు పంపించారు. ఏప్రిల్ 14న జరిగిన ఈ ఘటనపై డీజీసీఏకు ఎయిరిండియా ఫిర్యాదు చేసింది. పేజి 2లో ▶

## ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను
# ఎలా వినగలరు?



- అత్యధికం: మల్కాజ్‌గిరి (తెలంగాణ) వంటి చోట్ల సుమారు 30-39 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.
- అల్పం: కొన్ని చోట్ల కేవలం 60 వేల మంది మాత్రమే ఉన్నారు.
- ప్రశ్న: "ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా సమర్థంగా వినగలరు?" అని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల సంఖ్య సమతుల్యంగా ఉంటేనే ఎంపీ నిధుల వినియోగం, ప్రజలకు జవాబుదారీతనం మెరుగ్గా ఉంటుందని స్పష్టం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై కొనసాగిన సుదీర్ఘ చర్చ ముగిసింది. వీటిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళు_న్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. "మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరు? నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాం" అని అమిత్ షా పేర్కొన్నారు. పేజి 2లో ▶

## భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు:
# నోటమ్‌లు జారీ



2లో..

## హర్మూజ్‌పై ఇరాన్ కీలక ప్రకటన.. నౌకల రాకపోకలకు లైన్‌క్లియర్




2లో..

పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ ప్రకటించింది. అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతించనున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. లెబనాన్‌తో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ ప్రకటన వెలువడింది.



## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం.

2లో..

# నారా లోకేష్ దూకుడు..

### అభివృద్ధి, పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి

అమరావతి, ఏప్రిల్ 17:
ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి దిశగా మరింత వేగంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త కంపెనీలను ఆహ్వానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ పేర్కొన్నారు. గ్లోబల్ కంపెనీలతో చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే కొన్ని కీలక పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ప్రతిపక్షాలపై లోకేష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకతతో పనిచేస్తోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ జిల్లా పర్యటనలు కొనసాగిస్తున్నారు. స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలతో సమావేశమై అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు. పేజి 2లో ▶





2లో..

## చట్టసభల్లో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చింది: ఎంపీ లావు

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తెదేపా సంపూర్ణ మద్దతిస్తోందని ఆ పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.



2లో..

## మద్యం కేసులో వాసుదేవరెడ్డికి బెయిల్

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ2 నిందితుడు వాసుదేవ రెడ్డికి ఏసీబీ కోర్టు శుక్రవారం)బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది.



2లో..

## ప్రియుడితో కలిసి భర్త హత్య.. నలుగురి అరెస్టు

## శంషాబాద్ విమానాశ్రయంలో గంజాయి పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ప్రయాణికురాలి వద్ద గంజాయిని పట్టుకున్నారు. 3 కిలోల గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళ లగేజీని తనిఖీ చేయగా గంజాయి దొరికింది. నిందితురాలిని అరెస్టు చేసి విచారిస్తున్నారు.మరో ఘటనలో సంగారెడ్డి జిల్లా ఉస్మాన్ నగర్‌లో గంజాయి కొనుగోలు చేసిన నలుగురు వ్యక్తులను కొల్లూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## పరిపాలనపై ఫోకస్, ప్రజా సమస్యలపై సమీక్ష



అమరావతి, ఏప్రిల్ 17:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర పరిపాలనలో మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.
రాష్ట్రంలోని వివిధ శాఖల అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. పేజి 2లో

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన గురుకుల బిసి విద్యార్థులకు సన్మానం



మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు, ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖలో పెండింగ్ అంశాలపై ఈ సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు.

2 లో

# సంపాదకీయం

## అమెరికాపై ట్రంప్ దురాగతాలు!

జాతుల, సమాజాల భవితవ్యాలను నిర్మించడంలో వ్యక్తుల పాత్రకు తక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వడం చరిత్రకారులకు పరిపాటి. బ్రిటిష్ చరిత్రకారుడు ఈ.హెచ్.కార్ తన 'చరిత్ర అంటే ఏమిటి?' అన్న పుస్తకంలో చరిత్రను 'మంచి', 'చెడు' వ్యక్తుల కథలుగా కుదించివేసే చరిత్ర రచనా పద్ధతిని తిరస్కరించారు. చరిత్ర అనేది కేవలం నిష్పాక్షిక వాస్తవాల సమాహారం కాదని, అది వర్తమానానికి, గతానికి మధ్య జరిగే ఒక 'అంతులేని సంభాషణ' అని, అది తరచుగా చరిత్రకారుడి సొంత దృక్పథం ద్వారా రూపు దిద్దుకుంటుందని కార్ వాదించారు. 'మానవులు తమ చరిత్రను తామే సృష్టించుకుంటారు, కానీ వారు దానిని తమకు నచ్చినట్లుగా సృష్టించుకోరు. వారు దానిని తాము ఎంచుకున్న పరిస్థితులలో కాకుండా ఇప్పటికే ఉన్న, గతం నుంచి ఇవ్వబడిన, సంక్రమించిన పరిస్థితులలో సృష్టించుకుంటారు' అని కార్ల్ మార్క్స్ అన్నారు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో వ్యక్తులు మంచికో, చెడుకో చరిత్ర నిర్మాణంలో కీలక, నిర్ణయాత్మక పాత్ర వహిస్తారు. మనం నివసిస్తున్న ఈ కాలపు చరిత్రను ప్రభావితం చేస్తున్న వ్యక్తులలో డోనాల్డ్ ట్రంప్ మరెవ్వరి కంటే ప్రముఖుడు. అమెరికా అధ్యక్షుడిగా ఆయన ఉత్థానాన్ని విస్తృత ఆర్థిక వ్యవస్థలో విస్తృత మార్పులు, సాంకేతికతల్లో వినూత్న పురోగతి నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణ పర్యవసానాల పట్ల శ్వేతజాతి అమెరికన్ కార్మిక శ్రేణుల్లో తీవ్ర నిరాశానిరుత్సాహాలు నెలకొనడంతో పాటు నవ నవీన వార్తా మాధ్యమాలు సుసాధ్యం చేసిన విశేష ప్రచారం లేని పక్షంలో డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయ్యేవాడే కాదు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత కోట్లాది వ్యక్తుల అదృష్ట దురదృష్టాలను అతడు నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్నాడు. 2026లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కాకుండా మరో వ్యక్తి ఉన్నట్టయితే ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా పశ్చిమాసియాలోని ఇరాన్ పైకి యుద్ధానికి వెళ్లి ఉండేదేకాదు. అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించి ఉండేది కాదు. అలాగే పశ్చిమాసియా వెలుపలి దేశాలలో చమురు, వంటగ్యాస్, ఎరువుల ధరలు పెరిగి ఉండేవే కావు.ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధానికి దిగడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ చేసిన చెరుపు కంటే, పదిహేను నెలల క్రితం రెండోసారి అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అతడు తన సొంత దేశానికి చేసిన హానిపై ఈ కాలమ్‌లో దృష్టి పెట్టదలుచుకున్నాను. 'అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తాను' అని హామీ ఇచ్చిన ట్రంప్, అదే దేశాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాడు. కనీసం ఏడు ముఖ్య మార్గాలలో అమెరికాను అతడు భ్రష్టపరిచాడు.ట్రంప్ తన దేశానికి వ్యతిరేకంగా పాల్పడిన దురాగతాలలో మొదటిది ప్రభుత్వ పరిధిలో విధాన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియపై దాడి. అమెరికా అధ్యక్షుడు వెస్ట్ మినిస్టర్ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమంత్రి కంటే సాంకేతికంగా మహా శక్తిమంతుడే అయినప్పటికీ విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఇతరులను తప్పనిసరిగా సంప్రదించవలసి ఉంటుంది. అయితే ట్రంప్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేందుకు, ఏకపక్షంగా వ్యవహరించేందుకే ప్రాధాన్యమిచ్చాడు. జాతీయ చట్టసభ కాంగ్రెస్‌ను బేఖాతర్ చేయడంతో పాటు సొంత కేబినెట్‌ను సైతం విశ్వాసంలోకి తీసుకోకుండానే నిర్ణయాలు చేయడం ఆయనకు పరిపాటి అయింది. వెనెజువెలా, ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రకటించడమే అందుకు నిదర్శనం.అమెరికాపై ట్రంప్ దాడులలో రెండోది నిష్పక్షపాత కార్యనిర్వాహక శాఖ అనే భావన పట్ల బద్ధ వ్యతిరేకత చూపడం. న్యాయశాఖను తన ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఉపయోగించడమే ఇందుకు నిదర్శనం. చట్టం ప్రకారం నడుచుకున్న నిజాయితీపరులు అయిన అధికారులను సైతం వేధించేందుకు న్యాయశాఖను ట్రంప్ దుర్వినియోగపరిచాడు. తన విధానాలతో ఏకీభవించని పౌరులను బెదిరించేందుకు డెమొక్రాట్ల పాలనలో ఉన్న రాష్ట్రాలకు ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్లను ట్రంప్ నిరంతరాయంగా పంపుతున్నాడు. యుక్తాయుక్త విచక్షణ, న్యాయనిష్ఠతో కాకుండా పగ తీర్చుకోవడం, ప్రతీకారానికి పాల్పడడానికే ట్రంప్ పాలన ప్రాధాన్యమిస్తోంది. కక్షలు, కార్పణ్యాలు ఆయన నిర్ణయాలను బాగా ప్రభావితం చేస్తున్నాయి.ట్రంప్ తన దాడులలో అమెరికా సైన్యాన్ని సైతం మినహాయించలేదు. ఇది అమెరికాకు వ్యతిరేకంగా ఆయన మూడో దురాగతం. చట్టం ప్రకారం అధ్యక్షుడి నుంచి సైనికాధికారులు ఆదేశాలు తీసుకోవలసి ఉంటుంది. సైనిక వృత్తిలో ఉన్నవారు ఏ ఒక్క నిర్దిష్ట రాజకీయవేత్తకే కాకుండా ఏ రాజకీయ పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడం పూర్తిగా నిషిద్ధం. ఈ సంప్రదాయాన్ని ట్రంప్ ఉల్లంఘించాడు. తన పుట్టినరోజు సందర్భంగా వాషింగ్టన్‌లో సైనిక కవాతును నిర్వహించాడు. ఇటీవల సైనిక దళాల ప్రధాన అధికారికి ఉద్వాసన చెప్పేందుకు తన రక్షణ మంత్రికి ట్రంప్ అనుమతినిచ్చాడు. జెండర్, జాతి వివక్షలకు తావు లేకుండా సైనిక దళాలలో ప్రమోషన్లను ప్రోత్సహించడమే బర్తరఫ్ అయిన ఆర్మీ చీఫ్ నేరమయిపోయింది!ట్రంప్ దాడులలో నాల్గవది పత్రికా స్వాతంత్ర్యంపై జరుగుతోంది. తనకు, తన పాలనా విధానాలకు అనుకూలంగా వ్యవహరించాలని పలు మీడియా సంస్థల యజమానుల (ముఖ్యంగా వాషింగ్టన్ పోస్ట్ యజమాని జెఫ్ బెజోస్)ను ట్రంప్ బెదిరించాడు. మీడియా సంస్థలను కొనుగోలు చేసేందుకు కోటీశ్వరులు అయిన తన స్నేహితులను ప్రోత్సహిస్తున్నాడు. సీబీఎస్ ఇలానే చేతులు మారింది.జగద్విఖ్యాత అమెరికా విశ్వవిద్యాలయాలపై ట్రంప్ ఐదో దాడి జరుగుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి వ్యతిరేకంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యమించడం పట్ల ట్రంప్ ఆగ్రహోదగ్రుడు అయ్యాడు. పలు విశ్వవిద్యాలయాలకు ఫెడరల్ నిధులు నిలిపివేశాడు. అన్ని విశ్వవిద్యాలయాలు తన రాజకీయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ట్రంప్ హుకుం జారీచేశాడు. అంతర్జాతీయంగా తమకు ఎనలేని పేరు ప్రతిష్ఠలు సమకూర్చిన విద్వత్ సంప్రదాయాలు, విలువలకు తిలోదకాలు ఇవ్వక తప్పని విపత్కర పరిస్థితిని అమెరికన్ విశ్వవిద్యాలయాలకు ట్రంప్ కల్పించాడు.అత్యంత విశ్వసనీయమైన మిత్రదేశాల పట్ల దుర హంకారపూరితంగా వ్యవహరించడం ట్రంప్ దురాగతాలలో ఆరవది. పొరుగున ఉన్న కెనడాతో అమెరికాకు మొదటి నుంచీ ప్రశస్త, ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రాక ముందే ఆ మిత్రరాజ్యంతో వాణిజ్య సమరానికి తలపడ్డాడు. బలవంతంగా కలుపుకునే ప్రయత్నాలకూ నాంది పలికాడు. కెనడా ప్రధానమంత్రిని అమెరికా 51వ రాష్ట్ర గవర్నర్‌గా పరిగణిస్తున్నట్టు ప్రకటించాడు. ట్రంప్ ఇప్పుడు కెనడాను పరిహసించే, చిన్నబుచ్చే వైఖరులకు తాత్కాలికంగా స్వస్తి చెప్పాడు. అయితే నాటో సభ్య దేశాల పట్ల దౌత్య మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని ట్రంప్ కొనసాగిస్తున్నాడు. యూరోపియన్ దేశాల విధానాల పట్ల ట్రంప్ వ్యతిరేకత ఆ దేశాల నాయకుల పట్ల ఆయన వ్యక్తిగత ద్వేషంగా పరిణమించింది. పలువురు యూరోపియన్ నాయకులను ముఖ్యంగా బ్రిటన్, స్పెయిన్ ప్రధానమంత్రులను బహిరంగంగా చులకన చేసేందుకు కూడా ట్రంప్ వెనుకాడడం లేదు.అమెరికా అధ్యక్ష పదవి ప్రజాస్వామ్య విలువలు, సంప్రదాయాలను ఉద్దేశపూర్వకంగా బలహీనపరచడం కూడా ట్రంప్ దురాగతాలలో ఒకటిగా పేర్కొని తీరాలి. తన సోషల్ మీడియా పోస్టులో ఉపయోగిస్తున్న సంస్కార రహిత భాష, చేస్తున్న దుర్భాషలు.. తన కుటుంబ సభ్యులు, స్నేహితులకు ఆర్థిక లబ్ధిని సమకూర్చేందుకు అధ్యక్ష పదవీ అధికారాలను దుర్వినియోగం చేయడంలో అది స్పష్టంగా కనిపిస్తోంది. మొరటుతనం, అవినీతిలో ట్రంప్ తన పూర్వ అధ్యక్షుల నందరినీ మించిపోయాడు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్ష పదవి ప్రతిష్ఠను బాగా దెబ్బతీశాడు.రెండో రాకడ అనంతరం ట్రంప్ తన సొంత దేశానికి వ్యతిరేకంగా పాల్పడిన దాడులు, దురాగతాలకు ఇవన్నీ దృష్టాంతాలు. తాను ఎంతగానో ప్రేమించే దేశానికి, మళ్లీ ప్రపంచ గొప్ప శక్తిగా నిలబెడతానని వాగ్దానం చేసిన దేశానికి ట్రంప్ మూలంగా వాటిల్లిన నష్టాన్ని అవి సూచనప్రాయంగా వెల్లడిస్తాయి. మొత్తం మీద అమెరికాను ట్రంప్ బలహీనపరిచాడు. ఎన్నడూ లేని విధంగా అమెరికాను తక్కువ గౌరవాస్పద దేశంగా దిగజార్చాడు. మొదటిసారి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ట్రంప్ తరచూ మొండిగా, విడ్డూరంగా వ్యవహరించేవాడు.

## చట్టసభల్లో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చింది: ఎంపీ లావు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లుకు తెదేపా సంపూర్ణ మద్దతిస్తోందని ఆ పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. డీలిమిటేషన్ బిల్లుకు కూడా తెదేపా మద్దతిస్తోందని స్పష్టం చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడారు.

"రిజర్వేషన్ల పెంపుపై మహిళలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. చట్టసభల్లో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చింది. దేశంలో 50 శాతం ఉన్న మహిళల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉంది. మహిళా రిజర్వేషన్లపై ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి" అని అన్నారు.

## మద్యం కేసులో వాసుదేవరెడ్డికి బెయిల్

మొదటిపేజీ తరువాయి

2, 4 సోమవారాల్లో విచారణ అధికారుల ఎదుట హాజరవ్వాలని, పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని, లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తులు ఇవ్వాలని ఆదేశించింది. ఇదే కేసులో మరో నిందితుడు ప్రణయ్ ప్రకాశ్ బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డిల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తి చేసింది. ఈ తీర్పును ఏప్రిల్ 24వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

## ప్రియుడితో కలిసి భర్త హత్య.. నలుగురి అరెస్టు

మొదటిపేజీ తరువాయి

పరకాల: ప్రియుడితో కలిసి భర్తను చంపించిన కేసులో భార్యతోపాటు నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతో హనుమకొండ జిల్లా పరకాలలో లావణ్య అనే మహిళ తన భర్త సుమన్ (35)ను హత్య చేయించిన సంఘటన రెండ్రోజుల క్రితం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సోదరుడు రాజు, ప్రియుడు నరేశ్‌తో కలిసి భర్తను చంపించినట్లు పోలీసులు నిర్ధరించారు. హత్య అనంతరం పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు గుర్తించారు. భర్తను చంపేందుకు రూ.5లక్షలకు సుఫారీకి ఒప్పించినట్లు పోలీసులు వెల్లడించారు.

**అసలేం జరిగిందంటే..**

పరకాల పట్టణానికి చెందిన మడికొండ సుమన్ (35) స్థానిక ఓ రెస్టారెంట్‌లో పని చేస్తుండేవాడు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు. భార్య లావణ్య కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన ఒకరితో వివాహేతర సంబంధం పెట్టుకోగా దీనిపై పలుమార్లు ఇంట్లో గొడవలు జరిగాయి. కొద్ది రోజుల కిందట లావణ్య భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రావులపల్లిలోని తన పుట్టింటికి వెళ్లారు. ఈ నెల 3న సుమన్ కనిపించకుండా పోయారు. ఆయన తండ్రి సాంబయ్య నాలుగైదు రోజులపాటు ఎక్కడ వెతికినా కొడుకు ఆచూకీ లభించకపోవడంతో 8న పరకాల పోలీసులకు ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదు చేశారు. చివరకు భార్య లావణ్యపై పోలీసులకు అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ నెల 4న కొందరితో కలిసి ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దయ్యాలవాగు సమీపంలో సుమన్‌పై పెట్రోల్ పోసి చంపినట్లు తేలింది.

## ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం:

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం రాజ్గులో సుమారు ?4,000 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న 'రెన్యూ ఫొటోవోల్టాయిక్స్' సోలార్ ప్లాంట్‌కు చంద్రబాబు ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో 'అమరావతి'ని అధికారిక రాజధానిగా చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.

## నారా లోకేష్ దూకుడు..

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.అలాగే, ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేయడానికి డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆన్‌లైన్ సేవల విస్తరణ, పారదర్శక విధానాల అమలుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.మొత్తంగా రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని నారా లోకేష్ మరోసారి వెల్లడించారు.

## పరిపాలనపై ఫోకస్, ప్రజా సమస్యలపై సమీక్ష

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా రైతులు, యువత, నిరుద్యోగుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఇదే సమయంలో పార్టీ బలోపేతంపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి కేంద్రీకరించారు. జనసేన పార్టీ నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, రాబోయే రాజకీయ పరిస్థితులపై చర్చలు జరుపుతున్నారు. పార్టీ నిర్మాణాన్ని గ్రామ స్థాయి వరకు బలపరచాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలతో నేరుగా మమేకం కావాలనే ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ త్వరలోనే జిల్లాల పర్యటనలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ పర్యటనల్లో స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా పరిపాలన ఉండాలని, అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.మొత్తంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన దిశగా పవన్ కళ్యాణ్ తన దృష్టిని కేంద్రీకరించినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

మొదటిపేజీ తరువాయి

కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

## ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?

మొదటిపేజీ తరువాయి

**మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల ఓటర్లు..**

"మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే" అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు.

**ఉత్తరాది.. దక్షిణాది కాదు..**

"ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**అలా చేస్తే మద్దతిస్తారా..?**

మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.

## భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు:

మొదటిపేజీ తరువాయి

క్షిపణుల ప్రయోగాలు చేపట్టనున్న నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌లు ఒకేసారి నోటమ్‌లు జారీ చేశాయి. ఈ క్రమంలో అరేబియా సముద్రంలో పోటాపోటీగా ఇరుదేశాలు క్షిపణుల విన్యాసాలు జరపనున్నట్టు తెలుస్తోంది.

ఏప్రిల్ 20, తెల్లవారుజామున 3:00 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3:00 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22న ఉదయం 9:30 నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9:30 గంటల వరకు సుదీర్ఘ కాలానికి ఈ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని 'నోటీసెస్ టు ఎయిర్‌మెన్' (చీూుూవీ), 'మారిటైమ్ అడ్వైజరీస్' లాంటి హెచ్చరికలు జారీ చేయడం దేశాల మధ్య సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే ఇరుదేశాలు ఒకేసారి ఈ నోటమ్‌లు ప్రకటించడం విశేషం.

పాక్ 200 కిలోమీటర్ల మేర ఈ జోన్‌ను ప్రకటించగా, దానికి రెట్టింపుగా భారత్ 400 కిలోమీటర్ల క్షిపణుల విన్యాసం కోసం జోన్‌ను ప్రకటించింది. అయితే సరిహద్దు దేశాలు తరచూ ఇలాంటి క్షిపణుల ప్రయోగాలు నిర్వహిస్తూనే ఉంటాయి. ఆపరేషన్ సిందూర్(ూఱఅంశీశీ) జరిగిన ఏడాది తర్వాత ఈ ఆయుధ పరీక్షలపై ప్రకటనలు వెలువడడం గమనార్హం.

## హార్మూజ్‌పై ఇరాన్ కీలక ప్రకటన.. నౌకల రాకపోకలకు లైన్‌క్లియర్

మొదటిపేజీ తరువాయి

కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హార్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగనున్నాయని తెలిపారు. ఇరాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.

పడిపోయిన ముడిచమురు ధరలు

ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

ఇరాన్ ప్రకటనతో అమెరికా స్టాక్ మార్కెట్ దూసుకెళ్తోంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ 1 శాతం పెరగ్గా.. ఎస్అండ్‌పీ 500 సూచీ 0.7 శాతం పుంజుకొంది. నాస్‌డాక్ కాంపోజిట్ ఒక శాతం మేర లాభపడింది. భారత్ స్టాక్ మార్కెట్‌ను ప్రతిఫలించే గిఫ్ట్ నిఫ్టీ (ఫ్యూచర్స్) సైతం దాదాపు 300 పాయింట్లు మేర లాభంతో 24,700 పాయింట్ల ఎగువన ట్రేడవుతోంది.

## గంజాయితో పట్టుబడ్డ ఎయిరిండియా కోపైలట్.. వెనక్కి పంపిన అమెరికా

మొదటిపేజీ తరువాయి

ఈ విషయాన్ని ఎయిరిండియా (ూాఅతీ ×అఎఱు) సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. చట్ట ఉల్లంఘనలను తాము ఏమాత్రం ఉపేక్షించబోమని పేర్కొంది. కంపెనీ నిబంధనల ప్రకారం సదరు కోపైలట్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపింది. గతంలోనూ ఎయిరిండియాకు చెందిన ఓ పైలట్ ఇదే విధంగా నిబంధనలు ఉల్లంఘించి అధికారులకు పట్టుబడ్డారు. డిసెంబర్ 2025లో వాంకోవర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దిల్లీ వెళ్లాల్సిన విమానానికి చెందిన ఎయిర్ ఇండియా కెప్టెన్ రెండు బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో విఫలమయ్యారు. దీంతో కెనడా అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన

మొదటిపేజీ తరువాయి



బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై సమావేశంలో మాట్లాడామని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కాటమయ్య రక్షణ కవచాలను.. శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కేంద్రానిది నియంతృత్వ వైఖరి.. మహిళా బిల్లుపై బీజేపీ డ్రామాలు చేస్తుంది

**- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఊరుకోం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటు విమర్శలు**




వేములవాడ, ఏప్రిల్ 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ద్వయం రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడం ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని పేర్కొంటూ, ఇది కేంద్ర ప్రభుత్వ అహంకారానికి తగిన సమాధానమని అభివర్ణించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. 2023లో ఆమోదం పొందిన బిల్లును 2024 ఎన్నికల్లో అమలు చేయకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టడం మహిళల హక్కులను వాయిదా వేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లును విడిగా తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. జనాభా నియంత్రణలో ముందంజలో ఉన్న రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పోరాడుతారని తెలిపారు...తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం "తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన తేజస్వి సూర్య వ్యాఖ్యలను కిషన్ రెడ్డి సమర్థించడం సిగ్గుచేటు. దీనిపై తెలంగాణ సమాజానికి ఆయన సమాధానం చెప్పాలి."కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, మహిళలను మరియు దక్షిణాది రాష్ట్రాలను మోసం చేసే ప్రయత్నాలకు తగిన సమయంలో ప్రజలే సమాధానం ఇస్తారని ఆయన హెచ్చరించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకతపై బిజెపి నిరసన

**- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**
**- మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన కాంగ్రెస్ పై విమర్శలు**
**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో**



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కోసం నరేంద్ర మోడీ గారి దీజీ ప్రభుత్వం నారి శక్తివంతం శక్తి వంద్దన్ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఆ బిల్లులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమే. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం. మాటల్లో మహిళా సాధికారత అని చెప్పుకుంటూ, చేతల్లో మాత్రం వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ బిల్లును అడ్డుకోవడం అంటే సమాజ ప్రగతిని అడ్డుకోవడమే. ఇప్పటికైనా విపక్షాలు తమ సంకుచిత రాజకీయాలను పక్కనబెట్టి, మహిళల హక్కులను గౌరవిస్తూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి. లేకపోతే మహిళల తీర్పు ప్రజాస్వామ్యంలో వారికి తగిన సమాధానం చెబుతుంది. రానున్న రోజులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట అంటే మడమ తిప్పని నాయకుడు మహిళల బిల్లును రానున్న రోజులలో ఆమోదం వరకు వదిలి పెట్టదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య పొన్నాలపల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున కోడె స్వప్న నాయకులు సీనియర్ నాయకుడు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ బండ దేవయ్య కృష్ణ కాంతి యాదవ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ నవీన్ మధు నాయకుడు పాల్గొన్నారు

# మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకతపై నిరసనలు

**- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**
**- బీజేపీ నేతల ఆగ్రహం...**
**- మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని కాంగ్రెస్‌పై విమర్శలు**



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 18 ముస్తాబాద్

పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకపోవడంపై నిరసనగా బీజేపీ నాయకులు మండలంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ మహిళల భావాలను గుర్తించి, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించడం ద్వారా మహిళల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దారి తీసారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం మహిళల ఎదుగుదలను అడ్డుకునే విధంగా ఈ బిల్లును వ్యతిరేకించిందని, దీని ద్వారా దేశవ్యాప్తంగా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని విమర్శించారు. తదనంతరం మండల అధ్యక్షుడు సౌల క్రాంతి మాట్లాడుతూ... మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు స్కూటీలు, తులం బంగారం, ఆర్థిక సహాయం వంటి వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలు అబలలు కాదని, సభలలో సమాన హక్కులు పొందేలా చేయడం బీజేపీ లక్ష్యమని చెప్పారు. వంటింటికే పరిమితమైన మహిళలను చట్టసభల్లోకి తీసుకువచ్చి పురుషులతో సమాన గౌరవం కల్పించడం బీజేపీ ప్రభుత్వ కట్టుబాటు అని వివరించారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీకి తగదని, దేశ మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్**



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

వేములవాడ, ఏప్రిల్ 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం--2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ట దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు హాసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నిరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నే నాగేష్, భరత్ తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని

**- కొమ్మెట రాజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు**



ముస్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల వారు రైతులు వరి ధాన్యాన్ని కోసుకొని తీసుకొచ్చి కొనుగోలు సెంటర్ల వద్ద పోసిన పట్టించుకోని అధికారులు .

గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలనలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతోని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు సెంటర్లను ముందుగానే అధికారులకు చెప్పి ప్రారంభించమని చెప్పేవాడు. రైతులకు కొనుగోలు సెంటర్ల వద్ద ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చేవాడు ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి రైతుల సమస్యలను గాలికి వదిలేసి వడ్ల కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారు. అకాల వర్షాలు పడితే రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని తెలియజేస్తున్నాము ఎండ తీవ్రత వల్ల రైతులకు వడదెబ్బ కలిగే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు సెంటర్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శంకర జయంతి మహోత్సవాలు వైభవంగా ప్రారంభం...

వేములవాడ, ఏప్రిల్ 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శంకర జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి.

ఈ మహోత్సవాలు వైశాఖ శుద్ధ పాడ్యమి నుండి పంచమి వరకు ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వస్తి పుణ్యాహవాచనం నిర్వహించబడింది. అనంతరం మూలమూర్తులైన లక్ష్మీ గణపతి స్వామివారికి అధర్వశీర్ష పఠనంతో ఐదు రోజులపాటు అభిషేకాలు జరుగనున్నాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతుంది. అలాగే రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి దేవాలయ అర్చకులు ఆంతరంగికంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఉపనిషత్ భాష్య పారాయణం, వేద పారాయణాలు, ఇతర విశిష్ట పారాయణాలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రతిరోజూ సాయంకాలం శంకర విజయము పై ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మహోత్సవాల చివరి రోజు అయిన పంచమి నాడు సాయంకాలం వేద సదస్సు నిర్వహించబడుతుంది. అలాగే వైశాఖ మాస విశిష్టతను పురస్కరించుకుని వసంతోత్సవ పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా ముగించనున్నారు.

ఈ కార్యక్రమాలు రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.

# ఆంగ్లేయుల పై తిరగబడ్డ వీరుడు... తాంతియా తోపె

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**



వేములవాడ, ఏప్రిల్18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో గొప్ప నాయకుడు, బ్రిటిష్ వారికి గెరిల్లా పద్ధతిలో ముచ్చెమటలు పట్టించిన తాంతియాతోపే 167వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో తాంతియాతోపే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత ప్రభావంతమైన గొప్ప నాయకులలో తాంతియాతోపే ఒకరని, తాంతీయా తోపే అసలు పేరు రామచంద్ర పాండురంగ తోపేయని, ఆయన ఫిబ్రవరి 16, 1814 పూణేలో జన్మించారని, అధికారిక సైనిక శిక్షణ లేకపోయినా, 1857 తిరుగుబాటులో అత్యంత సమర్థవంతమైన జనరల్ గా నిరూపించుకున్నారని, మరాఠా పీష్వా నానా సాహెబ్ కు అత్యంత నమ్మకమైన అనుచరుడిగా, కాన్పూర్ లో బ్రిటిష్ వారిపై పోరాటంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టడంలో తాంతియా తోపే గిరిల్లా యుద్ధతంత్రంలో దిట్ట అని, చాలినంత సైన్యం లేకపోయినా చాకచక్యంగా పోరాడి బ్రిటిష్ వారిని బెంబేలెత్తిరించారని, ఝాన్సీ రాణి లక్ష్మీబాయితో కలిసి గ్వాలియర్ ను స్వాధీనం చేసుకోవడంలో మరియు బ్రిటిష్ వారిపై పోరాటంలో అద్భుతమైన ధైర్య సాహసాలను ప్రదర్శించారని, చివరి వరకు బ్రిటిష్ వారికి లొంగిపోకుండా మాతృభూమి స్వేచ్ఛ కోసం పోరాడి ఏప్రిల్ 18,1859న శివపురిలో బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుంది

- రైతు ని రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పసరమడ్ల , ఎల్లంల, ఎర్రకుంట తండా మరియు ఎర్రగోల్ల పహాడ్ గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ విచ్చేసి ప్రారంభించి రైతులను ఉద్దేశించి రైతుల కోసం మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళల ప్రభుత్వం ఆధ్వర్యంలో అండగా ఉంటాము అని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు, రైతులకు ,మహిళలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాయిచ్చర్ వచ్చే విధంగా చూసుకొని సెంటర్కు ధాన్యం తీసుకురాగలరని మనవి.రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి అని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ శంకరయ్య,ఆయా గ్రామాల సర్పంచ్లు మిద్దపాక ప్రియాంక కరుణాకర్, దేవునూరి సతీష్,శ్రీకాంత్ నాయక్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, జజ వెంకటేష్,స్వప్న,వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,మహిళా నాయకులు శిరీష రెడ్డి,,వివిధ గ్రామాల రైతులు,మహిళలు, ముఖ్య నాయకులు జనగాం సోమి రెడ్డి,చంద్రం గౌడ్,కృష్ణ, నారాయణ,శేఖర్ యాదవ్, మైస గౌడ్,అంజన్న, బిక్షపతి, రవి, శ్రీను,రమేష్,రాజు, ప్రవర్ధన్, సాయి,ఆయా గ్రామాల నాయకులు,యూత్, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి స్కూల్‌లో ఘనంగా యూకేజీ గ్రాడ్యుయేషన్ డే



మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 18

స్థానిక శ్రీవాణి స్కూల్‌లో శనివారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్యాభ్యాసంలో తొలి అడుగు పూర్తి చేసిన సందర్భంగా వారికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు అందజేశారు.స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. సత్యం విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు పునాది ఈ దశలోనే వేయబడుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పిల్లలు బాగా చదివి మంచి క్రమశిక్షణతో తల్లీ దండ్రులకి మంచి పేరు తేవాలి అన్నారు ఆటపాటలతోపాటు సంస్కృతి సాంప్రదాయం మా పాఠశాలలో నేర్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# జగిత్యాల లో జీవన్ రెడ్డితో చల్మెడ భేటీ...



వేములవాడ, ఏప్రిల్ 20, మేకార్తి దినపత్రికప్రతినిధి :

ఈనెల 20న జగిత్యాల లో జరిగే కెసిఆర్ బహిరంగ సభ సందర్భంగా ఈరోజు జరిగే సమావేశానికి వేములవాడ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఽ మాజీ ఎంపీ బాల్క సుమన్ తో కలిసి జగిత్యాలకు చేరుకున్నారు. అక్కడ జగిత్యాల లో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి వెల్కమ్ టూ బిఆర్ఎస్ పార్టీ అని గట్టిగా హత్తుకొని స్వాగతించారు. వారి వెంట వేములవాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ

- ఈ నెల 25 న తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావాన్ని విజయవంతం చేయండి
- జాగృతి నాయకులు, కూర సురేష్ పటేల్

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

ఈనెల ఏప్రిల్ 25వ తేదీనాడు మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసే రాజకీయ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ద సతీష్ నాయకులు జాగృతి నాయకులు కూరసురేష్ పటేల్, ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ల ఆవిష్కరణ చేశారు,శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వద్ద,తెలంగాణ , జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు,ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్దపీట వేస్తూ నీళ్ల నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో మనకు



సంపూర్ణంగా అందలేదు కాబట్టి ప్రశ్నించు ,పోరాడు పరిష్కరించు అనే నినాదంతో పోరాటం చేసే దిశగా కవితక్క కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్టీ పెట్టకముందే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పార్టీ నుండి పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరడం జరుగుతుంది కాబట్టి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల నుంచి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు యువకులు రైతులు విద్యార్థులు ఈ యొక్క కొత్త పార్టీ ఆవిర్భావ సభకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు వర్ద సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సంస్థ స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవితక్క జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర ఆవిర్భావంలో తన పాత్ర చాలా గొప్పది ఇది తెలంగాణ ప్రజానీకానికి తెలుసు కానీ గత పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి నీళ్లు నిధులు నియామకాలు సక్రమంగా అమలు చేయక కవితక్క మరో ఉద్యమాన్ని చేపట్టే దిశగా ఈరోజు సామాజిక తెలంగాణ ఏర్పాటు దిశగా రాష్ట్రంలో ఇంటి పార్టీని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసిన క్రమంలో తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజల ఆశీర్వాదం ఉండాలని ఏప్రిల్ 25 నాడు కొత్తగా ఏర్పాటు చేసేటటువంటి రాజకీయ పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యొక్క కొత్త పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, వర్ద సతీష్, జాగృతి నాయకులు కూరసురేష్ పటేల్,ఎల్లారెడ్డిపేటమండల ఇన్చార్జి, కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ ఇంచార్జ్, ఎడ్ల రమేష్, మండల నాయకులు, ఓరుసు అశోక్, ఎర్ర నర్సయ్య,, రంగారావు, నాయకపు స్వామి, తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు.

స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

- ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాం
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ



ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా తెలంగాణ రైతులకు శుభవార్త

- ఎల్లుండే ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు సాగు పెట్టుబడి కష్టాలు తీర్చేందుకు మరో కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా' పథకానికి సంబంధించి రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది.ఈనెల 20వ తేదీన (ఎల్లుండి) రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.50 కోట్ల ఎకరాల సాగు భూమికి ఈ పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. ఎకరానికి రూ. 6,000 చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయి. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా కాటారం వేదికగా నిర్వహించనున్నారు. అక్కడ జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో బటన్ నొక్కి నిధులను విడుదల చేస్తారు.రాష్ట్రంలోని సుమారు 73 లక్షల మంది రైతులకు మేలు చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే గత నెల 23వ తేదీన మొదటి విడత సాయాన్ని విజయవంతంగా పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. తొలి విడతలో ప్రతి రైతుకు కనీసం ఒక ఎకరానికి సరిపడా పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందజేసింది. తద్వారా దాదాపు రూ. 3,590 కోట్లు రైతుల ఖాతాల్లోకి చేరాయి. ఇప్పుడు రెండో విడతలో మరింత మంది రైతులను ఆదుకునేలా ప్రభుత్వం సిద్ధమైంది.తాజా సమాచారం ప్రకారం.. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 45,11,947 మంది అర్హులైన రైతులు ఈ ప్రయోజనాన్ని పొందనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 5,653 కోట్లను కేటాయించినట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఈ నిధులు నేరుగా రైతుల చేతికి అందడం వల్ల విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు వారికి ఎంతగానో వెసులుబాటు కలుగుతుంది.కేవలం ఈ రెండు విడతలతోనే ఆగకుండా.. మిగిలిన నిధులను కూడా త్వరలోనే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండో విడత ప్రక్రియ పూర్తికాగానే.. మూడో విడత నిధులను కూడా వీలైనంత వేగంగా రైతుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరుసగా ఇలా ఆర్థిక సాయం అందడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సాగు పనులు ఊపందుకుంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న ఈ శ్రద్ధ వ్యవసాయ రంగానికి కొత్త జీవం పోస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఈనెల 20 నుంచి ఓపెన్ టెన్త్,ఇంటర్, పరీక్షలు!

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ 18 హైదరాబాద్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యాపీఠం టాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ పరీక్షలు ఏప్రిల్ 20 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించను న్నట్లు టాస్ డైరెక్టర్ పీవీ శ్రీహరి, తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లును ఏప్రిల్ 9 నుంచే అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 20 నుంచి నిర్వ హించే ఓపెన్ టెన్త్, ఇంటర్, పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2: 30 నుంచి 5:30 వరకు రెండు సెషన్ల లో జరుగుతాయని అధికారులు తెలిపారు.ఇంటర్మీడియట్ ప్రాటికల్ ఎగ్జామ్స్ ఏప్రిల్ 28 నుంచి మే 5 వరకు జరగనున్నట్లు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) వెల్లడించింది.



# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు

- మద్యం సేవించి పట్టుపడితే గరిష్టంగా ఆరు నెలల జైలు శిక్ష తప్పదు.
- మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్షలు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు ఈరోజు సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు.విధించిన జైలు శిక్ష,జరిమానాల వివరాలు.

1.09 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 4000,రూపాయల జరిమాన.

2.07 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000 రూ. జరిమానా

3.ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000

4. ఇద్దరికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమాన.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "హతీతీఅజవ హ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.

మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మూగ జీవాలకు దాహం తీర్చిన సత్యసాయి సేవా సమితి



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని పెద్దమ్మ అటవీ ప్రాంతంలో శనివారం బొప్పాపూర్ గోరంటాల రాజన్నపేట శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మూగజీవాలకు మంచినీళ్లు అరటి పండ్లు ఏర్పాటు చేయడం జరిగింది . సత్య సాయి సేవ సమితి కన్వీనర్ కుల రవి మాట్లాడుతూ ఎండాకాలంలో మూగజీవాలకు మంచినీరు అందించడానికి మేము ప్రతి సంవత్సరం శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంచేయుచున్నామని ఆయన చెప్పారు

# శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

- అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ ఆధ్వర్యంలో


మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 గంభీరావుపేట మండలం రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ దేవాలయంలో మేజర్ గ్రామపంచాయతీ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ చేతుల మీదుగా శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరించినారు. తేదీ 21/04/2026 మంగళవారం రోజున సాయంత్రం4 గంటలకు గాయత్రి ఫంక్షన్ హాల్ లో శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కార్యక్రమం కలదు. రాచర్ల పార్థసారథి శర్మ( అధ్యక్షులు) మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుగును. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో రాచర్ల పార్థసారథి శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని హిందూ బంధువులు అందరూ చిన్నా పెద్ద తేడా లేకుండా పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కోడె రమేష్ బండ దేవయ్య పత్తి స్వామిరాజ్ దేవసాని కృష్ణ. దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ కొక్కు దేవేందర్ యాదవ్ అక్కపెల్లి బాలయ్య ఎక్కల దేవి



చంద్రం ఎక్కలదేవి జమున గంట అశోక్ శనిగరం సర్వోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# 92 ఏళ్ల వయసులో చాలామందికి నడవడానికే ఆసరా కావాలి,

కానీ ఈ బామ్మ మాత్రం ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లో నిలబడి ప్రాణాలకు ప్రాణం పోస్తున్నారు!




మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ హైదరాబాద్
హైదరాబాద్‌కు చెందిన ఈ 92 ఏళ్ల వృద్ధ గైనకాలజిస్ట్ డాక్టర్ కథ వింటే ప్రతి ఒక్కరికీ రోమాలు నిక్కబొడుచుకుంటాయి. బయట ప్రపంచంలో ఎప్పుడూ మరియు గురించి వాడివేడి చర్చలు జరుగుతూనే ఉంటాయి. ఒక దేశాభివృద్ధికి , మరియు ఎంత అవసరమో, ఒక సమాజం ఆరోగ్యంగా ఉండటానికి నిజమైన కూడా అంతే అవసరం. ఎలాంటి పదవులు ఆశించకుండా, అసలైన అంటే ఏమిటో ఈమె తన చేతల్లో చూపిస్తున్నారు. గత ఆరు దశాబ్దాలుగా అంటే 60 ఏళ్లుగా ఆమె వైద్య వృత్తిలో ఏకధాటిగా కొనసాగుతున్నారు.

ఈ ఆరు దశాబ్దాల కాలంలో ఆమె ఎన్నో వేల మందికి సురక్షితంగా ప్రసవాలు చేశారు. ఒకప్పుడు ఆమె చేతుల్లో పుట్టిన బిడ్డలు, ఇప్పుడు తమ పిల్లల ప్రసవాలకు కూడా ఆమె దగ్గరికే వస్తున్నారు అంటే ఆమె పట్ల వాళ్లకున్న నమ్మకం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్‌కు చెందిన ఈ వృద్ధ వైద్యురాలి అంకితభావం మాటల్లో చెప్పలేనిది. వృద్ధాప్యం ఆమె శరీరానికి వచ్చిందేమో కానీ, ఆమె వైద్య సేవ చేయాలన్న సంకల్పానికి రాలేదు. ఈ 60 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఆమె ఎన్నో రకాల సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ వెనకడుగు వేయలేదు.

ఉదయం లేచిన దగ్గరి నుండి ఆసుపత్రిలో పేషెంట్లను చూస్తూ, అవసరమైనప్పుడు సర్జరీ సమయంలో గంటల తరబడి ఆపరేషన్ థియేటర్ లో నిలబడి యువ డాక్టర్లకు సైతం మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఆధునిక వైద్య విధానాలు మారుతున్నా, తన అపారమైన అనుభవాన్ని నేటి తరానికి పంచుతూ, ఎందరికో రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. ప్రతి రోజూ ఆపరేషన్ థియేటర్ లో అడుగుపెట్టగానే ఆమెలోని శక్తి రెట్టింపు అవుతుంది. ఆమె అనుభవం ముందు ఎలాంటి సంక్లిష్టమైన ప్రసవమైనా అత్యంత సులభంగా జరిగిపోతుంది. అలసట అనే మాటే ఆమె నిఘంటువులో లేదు.

వైద్యో నారాయణో హరిః అనే మాటకు నిజమైన నిలువెత్తు నిదర్శనం ఈమె. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో కూడా తన ఊపిరి ఉన్నంత వరకు వైద్య సేవ చేస్తానంటున్న ఆమె నిస్వార్థ సేవకు ప్రతి ఒక్కరూ పాదాభివందనం చేయక తప్పదు.

# బంజేరుపల్లి గ్రామంలా ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
హుస్నాబాద్ మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో గ్రామ సర్పంచ్ రిక్కల లత రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బైరి ఆంజనేయులు, ఆరోవార్డు మెంబెర్ గంగారపు చేతన్ మరియు పాలక వర్గ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి టెక్నికల్ అసిస్టెంట్/జుజ తమ్ముడు జె. పర్శరాములు సహకారంతో ఉపాధి హామీ



ఝుస్త్రవంవవఝితీం మరియు గ్రామ ప్రజలు 75మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు.18మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ కొరకు 10మందినిలి హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఆపరేషన్ చేసి ఇంటి వద్ద సురక్షితంగా చేర్చుతామని డాక్టర్ తెలిపారు. మిగతా వారికి దశల వారిగా ఆపరేషన్ పూర్తి చేయబడును.ఇట్టి కార్యక్రమానికి కృషి చేసిన టెక్నికల్ అసిస్టెంట్/జుజ జె.పర్శరాములు కి, సహకరించిన సర్పంచ్,ఉపసర్పంచ్,ఆరవ వార్డ్ సభ్యుల గార్లకు,పాలక వర్గ సభ్యులకు మరియు గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లండన్ లో "జగిత్యాల కెసిఆర్ సభ" పోస్టర్ ని ఆవిష్కరించిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్.

- ప్రజలంతా కెసిఆర్ సందేశం కోసం ఎదురుచూస్తున్నారు.
- ఎన్నారై బీఆర్ఎస్ యూకే.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
లండన్ : ఈ నెల 20న జగిత్యాలలో కెసిఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిస్తూ ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో లండన్ పర్యటనలో ఉన్న మాజీ ఎంపీ మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్ "జగిత్యాల కెసిఆర్ సభ" పోస్టర్ ని ఆవిష్కరించారు.ప్రజలంతా కెసిఆర్ సందేశం కోసం ఎదురుచూస్తున్నారని, అలాగే ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసి.. బీఆర్ఎస్‌లో చేరుతున్న జీవన్ రెడ్డి కి ఎన్నారైల పక్షాన ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవ, ఉపాధ్యక్షులు రవి



రేతినేని, సత్యమూర్తి చిలుముల, ఎన్నారై బీఆర్ఎస్ యూకే సీనియర్ నాయకులు రమేష్ ఎసెంపెల్లి మరియు గణేష్ కుప్పాల తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఇన్సెంటివ్ రికవరీ నిర్ణయం ఉపసంహరణకు ఆవునూరు డీసీసీ బ్యాంక్ ఉద్యోగుల నిరసన

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 18 ముస్తాబాద్
డీసీసీ బ్యాంక్ ఉద్యోగులకు మంజూరు చేసిన ఇన్సెంటివ్‌ను తిరిగి రికవరీ చేయాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండలం ఆవునూరు డిసిసి బ్యాంకు ఉద్యోగులు శాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ శర్మ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, బ్యాంకు వ్యాపారాభివృద్ధి కోసం సమయానికి అతీతంగా అహర్నిశలు కృషి చేసినందుకు పాలకవర్గం మరియు



అధికారుల ఆమోదంతో 2023-2024 మరియు 2025 సంవత్సరాలకు గాను ఇన్సెంటివ్ మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల టీజీసీఏబీ వారు ఆ ఇన్సెంటివ్‌ను రికవరీ చేయాలనే నిర్ణయం తీసుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఉద్యోగులు తీసుకున్న ఇన్సెంటివ్‌పై ఆదాయపన్ను చెల్లించారని, ఇప్పుడు రికవరీ చేయడం వల్ల వారు రెండువిధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే నిరసనలను మరింత తీవ్రతరం చేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం లక్ష్మణ్ కు సాల్వతో సన్మానం




కరీంనగర్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి "గడ్డం లక్ష్మణ్" ని ఈరోజు కరీంనగర్ మాదిగ సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నక్క రాజేశ్వరరావు బండారి వేణుగోపాల్ రావు జింక మల్లేశం గొర్రె రాజన్న దండు అంజన్న కుమ్మరి శ్రీనివాస్ కొమ్ముల రాయమల్లు సంపతి అశోక్ దండు మధు దండు వరలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రశంస పత్రం అందజేత.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఆడెపు కిషన్ జనగాం డిపో ౯ఙ డ్రైవర్ గా ఉద్యోగం నిర్వహిస్తూనాడు. గత 30సంవత్సరాల ఎలాంటి ప్రమాదం లేకుండా వీధి నిర్వహణ చేసిన సందర్భంగా,వరంగల్ బస్సు డిపో లో నిర్వహించిన కార్యక్రమం లో ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్ , శాలువా తో సత్కరించి,ప్రశంస పత్రం అందచేసిన వరంగల్ హన్మకొండ కలెక్టరు లు మరియు సి పీ.



# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**– ఆత్మకూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి. కవిత**



మేకార్తి దినపత్రిక

మొన్న విడుదలైన ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆత్మకూరు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ విజయానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.కవిత సమర్థ నాయకత్వం, పర్యవేక్షణ మరియు నిష్ణాతులైన అధ్యాపకుల కృషి ముఖ్య కారణమని తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.కవిత ఆధ్వర్యంలో, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సంవత్సరం కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ విభాగంలో పప్పుల సత్య సిద్ధార్థ (439), బుసా సహస్ర (431), హుసేనపల్లి అర్జున్ (416), సంబారి జ్యోత్స్న (407), తోట యశ్వంత్ (406), సి ఈ సి విభాగంలో తాళ్ళ సాయి చరణ్ (432), బైపీసీ విభాగంలో పరికిరాల సాయిప్రియా (405) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి . రమాదేవి, ఎం.డి. జానీ పాషా, పి. కనకయ్య, బి.దిలీప్ కుమార్, వి.కరుణాకర్ రెడ్డి, బి. విజయమోహన్, బి. ఐలయ్య, జి. శ్రీనివాస్, జి. రాంప్రసాద్, బి. మల్లికార్జున్, జి. మల్లయ్య, బి.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాన్-టీచింగ్ సిబ్బందిలో శ్రీకాంత్, శివప్రసాద్, అనిల్ ,షమీమ్ మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.కవిత మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని, క్రమశిక్షణతో చదివి మంచి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఆమె నాయకత్వంలో కళాశాలలో చక్కటి విద్యా వాతావరణం ఏర్పడిందని, నిష్ణాతులైన అధ్యాపక బృందం కృషితో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అధ్యాపక బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసింది. కళాశాలలో ఉన్న చక్కటి వాతావరణం, నిష్ణాతులైన అధ్యాపక బృందం, డిజిటల్ తరగతి గదులు వంటి సౌకర్యాలతో పాటు ఈ విద్యా సంవత్సరంనుంచి మధ్యాహ్న భోజన పథకం అమలులోకి రాబోవటం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించబోతున్న విద్యార్థులు అందరూ గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆత్మకూరులో చేరి, ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించుకోవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

మేకార్తి దినపత్రిక



రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి మరియు మండల తహాశీల్దార్ సైదులు గారికి వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది.

**జేఏసీ ప్రధాన డిమాండ్లు**

- జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.
- రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.
- హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి.
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.
- పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.
- గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సనాతన బాలస్వామి , జిల్లా కోఆర్డినేటర్ మనెమోని శేఖర్, జెఏసి డివిజన్ ప్రెసిడెంట్ భీశ్వ, నాయకులు ఆంజనేయులు,కవిత, పద్మ , గోవర్ధన్, శివ, రాజు,శివ ప్రసాద్, అరవింద రావు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమ హక్కులు,డిమాండ్ల సాధన కోసం ఉద్యమ బాట పట్టిన చెన్నారావుపేట మండల ఉద్యోగ ఉపాధ్యాయులు

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలంలోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు,రెవెన్యూ శాఖ ఉద్యోగులు, ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు అందరు కలిసి... ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ , నినాదాలు చేస్తూ మండల విద్యా వనరుల కేంద్రం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ తీసి మండల తహసిల్దార్ గారికి మెమోరండం అందించడం జరిగింది. ఉద్యోగుల ముఖ్య సమస్యలైన పిఆర్సి రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షనర్ల ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, 2004 తర్వాత నియామకం పొందిన ఉద్యోగులు లకు శాపం అయినటువంటి పెన్షన్ విధానం అయిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ అయిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఈ పెట్టుబడుల పెన్షన్ బ్రతకంతా టెన్షన్ ల ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియుటీఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేందర్ గౌడ్ భానోతు వెంకన్న, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భద్రయ్య ఉమా శంకర్ గార్లు, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పత్తి నరసింహారెడ్డి, టీవీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు నరేందర్ శ్రీనివాస్ గురుమూర్తి , రెవెన్యూ శాఖ ఉద్యోగులు రషీద్, అంకూస్, బిక్షపతి మమత, అంజద్ ఖాన్ , రాజేందర్ సామ్రాట్ రాజు గ్రామ పాలనా అధికారులు చెన్నారావుపేట మండల విద్యాధికారి పాపమ్మ అవినాష్ లక్ష్మి పరుపాటి సుధాకర్ రెడ్డి, హరి పోలేపల్లి రవి అనిల్ మరి రాజు ప్రభాకర్ రావు తగరం యాకయ్య అజ్మీర స్వామి బోడరాజు, రత్నాసిందూర్ సుదర్శన చారి వెంకటేశ్వర్లు రాజు పరమేశ్వర్ బొమ్మెర సతీష్ సుష్మ పద్మ రజిత తదితరులు అశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# పీఆర్‌సీ వెంటనే అమలు చేయాలి టీపీటీఫ్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్



మేకార్తి దినపత్రిక

టీజీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీపీటీఫ్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**
**– తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**
**– మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు**



మేకార్తి దినపత్రిక

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ ఢ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా పుల్కల్ మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పుల్కల్ మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ ఛైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మీనారాయణ గ్రాౘఖ యా పుల్కల్ మండల అధ్యక్షులు,.బి.రామక్రిష్ణ ఘ్రాఖా పుల్కల్ మండల అధ్యక్షులు,+. ప్రహ్లాద్, గ్రాౘఖ యా ప్రధాన కార్యదర్శి,ఎం నవీన్ ఘ్రాఖా పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి,కె. శ్రీనివాసాచారి,ఎ బాలరాజ్,కె స్వప్న,నర్సిములు, రఘునాథ్ రెడ్డి, అనిల్ ఇతర ఉపాధ్యాయులు మరియు ఇతర డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మూడు రోజుల పాటు సెన్సస్-2027 శిక్షణ తరగతులు..

మేకార్తి దినపత్రిక



శుక్రవారం జనగనన ప్రక్రియ పై ఇన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు రేపటి నుండి మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతుల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మెదటి విడత లో తాడ్వాయి, లింగంపేట్, బిచ్కుండా, మాచారెడ్డి, సదాశివనగర్, జుక్కల్, మద్నూర్, గాంధారి, పిట్లం, నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, బిర్కూర్, బాన్సువాడ మండలాల్లో సెన్సస్-2027 శిక్షణ తరగతులు నిర్వహించబడనున్నాయని అలాగే, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ కామారెడ్డి పరిధిలో 2 బ్యాచ్‌లుగా శిక్షణ నిర్వహించబడుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులను క్రమ శిక్షణ తో వింటూ అవగాహన చేసుకొని జన గణన ప్రక్రియ లో తప్పులు దొర్ల కుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.

# వృత్తి శిక్షణ..భవితకు నిచ్చెన

మేకార్తి దినపత్రిక

ఉపాధి, ఉద్యోగ రంగాలపై కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ఇంటర్ 1ఎస్ టి ఇయర్ తరగతి పూర్తిచేసిన కేజీబీవీ విద్యార్థులు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం కుమ్మరిపల్లి కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తిచేసిన 20 మంది విద్యార్థులకు కళాశాల ప్రత్యేక అధికారి మోకేన దీపా ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులను జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వీఎంకే కంప్యూటర్ శిక్షణ, మీ-సేవ కేంద్రాల నిర్వహణ, ఐటీ, డిజిటల్ లావాదేవీలు, ఆధార్ పాఠశాల తయారీ తదితరాల గురించి వివరించారు. అనంతరం ప్రాక్టికల్ వర్క్‌లను అందించారు. భవిష్యత్తులో స్వాంతకార్య నిర్వహణలో శిక్షణ ఉపయోగపడుతుందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ మెత్తం శిక్షణ కార్యక్రమాన్నీ వొకేషనల్ ట్రైనర్ అయిన సంధ్య దగ్గర ఉండి నడిపించారు.

సమగ్ర శిక్షా విద్యార్థినులకు అవగాహన శిక్షణ పూర్తిచేసుకుని ధ్రువపత్రాలు పొందిన కేజీబీవీ విద్యార్థినులు విద్యార్థులకు ఉపయోగం కేజీబీవీ ప్రత్యేక అధికారి( వెల్గటూర్ ) దీపా సమగ్ర శిక్ష కార్యక్రమం కింద ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ విద్యార్థులకు ఉద్యోగస్తుల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఉన్నత విద్యను వెల్లడి విద్యార్థులు స్వయం ఉపాధి పొందడానికి మార్గం చూపుతుంది. ఉద్యోగ అవకాశాలకు దోహద పడుతుంది. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడవచ్చు విశేష రూపకల్పన.- ఎంపీసీ స్టూడెంట్ సిరి చందన కంప్యూటర్‌లో కీబోర్డ్, ఐటీ నిర్వహణ, మీ-సేవ కేంద్రాల మతిలు గురించి తెలిసింది. నమోదు పాటు ఇచ్చిన శిక్షణలో వివిధ ప్రవేశికల పత్రాలు, ఉన్నత చదువుకు కోసం దరఖాస్తు చేసే విధానం, ఆధార్ నమోదు, డిజిటల్ లావాదేవీలు, రైల్వే, బస్ టికెట్ బుకింగ్ గురించి అవగాహన కలిగింది. మీ-సేవ సీటిజన్ లాగిన్ చేసి క్రియేట్ చేసుకున్నా.




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com